# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 30 । జూలై । 2023 । పేజీలు : 10






చర్ల పునరావాస కేంద్రంలో బాధితులకు మంత్రి పువ్వాడ భరోసా...



భద్రాచలం : ముంపు ప్రాంతాల్లో ఎంపీ నామ నేతృత్వంలో ఎంపీల బృందం పర్యటన



భద్రాచలం : ముంపు ప్రాంతాల్లో సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పర్యటన

## 'నవోదయ'లో నలుగురి విద్యార్థులకు విద్యుత్ షాక్

### ఒకరి మృతి
### విద్యాలయం ఆవరణలో విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయిస్తుండగా ఘటన

**కూసుమంచి, జూలై 29(మనం న్యూస్) :** కూసుమంచి మండల పరిధిలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో నలుగురు విద్యార్థులకు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా ఒకరు మృతి చెందాడు. విద్యాలయ ఆవరణలో విద్యార్థులచే పాఠశాల సిబ్బంది ప్రధాన గేటు ముందు పారిశుద్యం నిర్వహిస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకు గురైయ్యారు. విద్యాలయం గేటు పై భాగంలో 11 కెవి విద్యుత్ లైన్ ఉండటంతో విద్యార్థులు ప్రధాన గేటు ముఖద్వారం ముందు బోర్డు ఏర్పాటు చేసే క్రమంలో విద్యుత్ వైర్లకి ఇనప బోర్డు తగిలి ప్రమాదవాశత్తు షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో ముగ్గురి విద్యార్థులు విధ్యుత్ షాక్ గురికాగా , ఒక విద్యార్థి మృతి చెందాడు. విద్యాలయంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న కొక్యతండా గ్రామానికి చెందిన హలవత్ దుర్గా నాగేందర్ (16) ని 108 సహాయంతో ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. పిల్లలతో పారిశుధ్య పనులు నిర్వహించడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.





## ప్రకృతి బీభత్సతానికి... మానవ తప్పిదాలు తోడు...



- సహజ ప్రవాహా మార్గాల మూసివేత
- ఎటూ పోయేదారి లేక వీధులు ఇండ్లు ఊళ్ళనే ఊడ్చే స్తున్న వరదనీరు
- ముసురుపడితే మునుగుతున్న గ్రామాలు పట్టణాలు





**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 29 (మనం ప్రతినిధి) :** పృకృతిలో కాలంలో వర్షాలు పడడం, తుఫానులు రావడం అత్యంత సహజమే. కానీ ప్రకృతి వైపరీత్యాలకు తోడు మానవ తప్పిదాలు కూడా వర్షాకాలంలో ఇండ్లు, వీధులతో పాటు, ఊళ్ళకి ఊళ్లే వరద తాకిడికి గురవుతున్నాయి. ఇది ఏ ఒక్క పల్లెకో, పట్టణ ప్రాంతానికో పరిమితం కాకుండా నగరాలకు సైతం ఈ ముప్పు తప్పడం లేదు. పల్లెలు, పట్టణాలు, నగరాలలో జనాభా విపరీతంగా పెరిగిపోవడంతో, విచ్చలవిడిగా జనావాసాలు పెరిగిపోతున్నాయి. జనావాసాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఒక క్రమ పద్ధతిలో కాకుండా తమ ఇష్టం వచ్చినట్లు భారీ నిర్మాణాలు గృహ నిర్మాణాలు చేపట్టడంతో, ముఖ్యంగా వరదల సమయంలో జనావాస ప్రాంతాల ప్రజలు వరద తాకిడికి గురవుతున్నాయి. వానాకాలంలో సహజంగా సంభవిస్తున్న కొద్దిపాటి ముసురు వానలకే జనావాసాలన్నీ వరద తాకిడికి గురవుతున్నాయి. వరద నీరు ఎటు పోయే దారి లేక రోడ్లపైకి ఇండ్లలోకి వచ్చి ప్రజా జీవితాన్ని అవస్థల పాలు చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సహజ ప్రవాహ మార్గాల మూసివేత....మానవునికి అత్యంత అవసరమైనది నీరు. ఆది నుండి చూసుకుంటే, నీటి లభ్యత 2లో..

## కిన్నెరసాని వాగు దాటుతూ వ్యక్తి గల్లంతు



**ఆళ్లపల్లి, జూలై 29 (మనం న్యూస్) :** ప్రమాదవశాత్తు కిన్నెరసాని వాగు దాటుతూ వ్యక్తి నీట మునిగి గల్లంతైన సంఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రాయపాడు పంచాయతీ ముత్తాపురం గ్రామానికి చెందిన చాట్ల బుచ్చయ్య (50) అనే వ్యక్తి కిన్నెరసాని వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడనీ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై రతీష్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. వ్యక్తి గల్లంతయిన సమాచారం తెలుసుకున్న ఆర్డీవో శిరీష, ఇల్లందు డి.ఎస్.పి రమణామూర్తి, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, మండల కేంద్రానికి చేరుకొని సంఘటన స్థలంలో గాలింపు చర్యలను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి వాగులు ఒప్పంగి ప్రవహిస్తున్నాయని సరదా కోసం కానీ అత్యవసర పరిస్థితిలో గానీ చేపల వేటకు గాని వాగులు దాటే సాహసం ఎవరు చేయరాదని 2లో..

# మీతోనే మేమున్నాం.. భయం వద్దు

## వరద బాధితులకు ఎంపీ నామ భరోసా

భద్రాచలం గోదావరి వరద ప్రాంతాల్లో ఎంపీల విస్తృత పర్యటన

పునరావాస కేంద్రాల సందర్శన

– వరద బాధితులకు పరామర్శ

భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి వరద పరిశీలన



**భద్రాచలం, జూలై 29(మనం న్యూస్) :** మీతోనే మేమున్నామని, భయపడవద్దని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గోదావరి వరద బాధితులకు అభయం ఇచ్చి , భరోసా కల్పించారు. శనివారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,, ఎమ్మెల్సీ, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు , పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు తో కలసి శనివారం ఎంపీ నామ నేతృత్వంలో భద్రాచలం గోదావరి వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ లోను, భద్రాచలం పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, వరద బాధితులను స్వయంగా కలుసుకొని, మాట్లాడి, వారి బాధలను అడిగి తెలుసుకుని, పరామర్శించారు. అనంతరం బూర్గంపాడు ను చుట్టుముట్టిన గోదావరి వరద నీటిలో నడిచి వెళ్లి, వరద పరిస్థితిని అంచనా వేశారు.గ్రామస్తులు తోను, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు బూర్గంపాడు వద్ద ఉత్తరం, తూర్పు వైపు చుట్టుముట్టిన వరద నీటిలో నడిచి వెళ్లి, వరద తీవ్రతను సందర్శించారు. తర్వాత మంత్రి అజయ్ కుమార్ తో కలసి భద్రాచలం కరకట్ట ఎక్కి, గోదావరి వరద తీవ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకు నేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకుందని , భయపడాల్సిన అవసరం లేదన్నారు. పోలీస్, రెవెన్యూ, అధికార యంత్రాంగం సర్వం సిద్ధమై సేవలందిస్తుందని , అప్రమత్తంగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో పునరావాస కేంద్రాల్లో షెల్టర్ తీసుకోఖీవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు వంటి కనీస సదుపాయలుండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు పరిస్థితి ని సమీక్షిస్తూ అధికారులను, ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారని, సీఎం ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు ప్రజలతోనే ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచు కుంటూ , ధైర్యం చెబుతు న్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు, చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్, పాల్గొన్నారు.

## మైనార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని

# మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి వినతి

**చర్ల జులై 29 (మనం న్యూస్ ) :** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.వరద బాధితులను ముంపు బాధితులను గోదావరి పరిస్థితి పర్యవేక్షించడానికి వచ్చిన పువ్వాడ మంత్రి అజయ్ కుమార్ కి ముస్లిం ప్రజలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ప్రసంగించారు. ప్రధానంగా చర్ల మండలంలోని లింగాపురంపాడు పంచాయతీ లింగాపురం పాడులో ముస్లింలకు మసీదు కూలిపోయే పరిస్థితి ఉందని దాని నిర్మాణానికి కృషి చేయాలని,అలాగే వెనుకబడిన వారిగా మేము ఏ అభివృద్ధి పనులకు నోచుకోలేకపోతున్నామని సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని,దళిత బంధు,రైతుబంధు లాంటి పథకాలు మాకు ఇవ్వాలని కోరారు.అలాగే గృహలక్ష్మి లాంటి పథకానికి



మమ్ములను కూడా అర్హులుగా ప్రకటించాలని వారు కోరారు. భిన్నత్వంలో ఏకత్వం లాగా కలిసిపోయే ఈ దేశంలో ముస్లింలమైన మేము కూడా ప్రజలమేనని ఈ ప్రభుత్వాలు గుర్తించాలని వారు అన్నారు.గోదావరి వరదలకు మేము కూడా నష్టపోయామని నష్టపరిహారం చెల్లించే విధంగా చూడగలరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ జీత్తు షాహిద్ ఇమ్రాన్ పర్వీన్ పర్వానా నాయకుడు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులపై పోస్ట్ కార్డు ఉద్యమం

### జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయండి : టియుడబ్ల్యూజే (ఐజే యు) జిల్లా కమిటీ విజ్ఞప్తి

**ఖమ్మం, జూలై 29(మనం న్యూస్) :** వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల లో చెల్లుబాటు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న ( సోమవారం) ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని టి. యు. డబ్ల్యూ. జె (ఐజేయు) ,జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రు లలో అమలు అయ్యే విధంగా చూడడంతో పాటు హెల్త్ కార్డు లేని వారికి కొత్తగా హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు .

ఖమ్మం జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో టి యు డబ్ల్యు జే ఐజేయు ఆధ్వర్యంలో ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ,యూనియన్ జిల్లా, నియోజకవర్గ, మండల బాధ్యులు, ముఖ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని వారు కోరారుఖమ్మం జిల్లా కేంద్రంలో ఆ రోజు బొమ్మన సెంటర్లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రామనారాయణ ముఖ్యఅతిథిగా హాజరౌతారని కావునా ఖమ్మం నగరంలోని జర్నలిస్టు మిత్రులందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు

## ప్రకృతి భీభత్సానికి మానవ తప్పిదాలు తోడు...

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ప్రదేశాలలోనే మానవులు, ఆవాసాలు ఏర్పరచుకున్నారని చరిత్ర చెబుతోంది. సమృద్ధిగా నీరు ప్రవహించే నదుల పక్కన పెద్ద పెద్ద నగరాలు ఏర్పడడం అతి సహజంగా జరిగిన. పట్టణాలు, గ్రామాలు కుగ్రామాలకు సంబంధించి కూడా, నీటి అవసరాల కోసం చెరువులు, కుంటలు ఉన్న ప్రాంతాలనే నివాస ప్రాంతాలుగా ఎంచుకునేవారు. అందుకే ఎక్కడ చూసినా ప్రతి గ్రామానికి ఒక చెరువు ఒక గుంటనో నీటి అవసరాల కోసం కచ్చితంగా ఉంటుంది. అంటే ప్రతి గ్రామానికి, ప్రతి పట్టణానికి ఒక



పల్లపు ప్రదేశం నీటి అవసరాల కోసం చెరువులా, కుంటలా విస్తరించి ఉంటుంది. గత కాలంలో జనాభా తక్కువ ఉండేది కనుక, గ్రామాలలో విశాలమైన ప్రాంగణాలలో కుటుంబాల నివసిస్తుండేవి. ఆయా గ్రామాలలో, పట్టణాలలో విస్తారమైన వర్షాలు కురిసినప్పటికీ, ముసురు, తుఫానులు సంభవించినప్పటికీ, సహజ ప్రవాహ మార్గాల ద్వారా పల్లపు ప్రదేశాలలో ఉన్న చెరువులు కుంటలు నిండి వ్యవసాయానికి ఉపయోగపడుతూ ఉండేవి. జనావాసాలు పూర్తిగా పెరిగిపోవడం, నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టడం, సహజ ప్రవాహ మార్గాలను పూడ్చివేయడం, ఇతరత్రా కారణాల మూలంగా, వరద నీరు ప్రాంతాలకు ప్రవహించే వీలు లేక రోడ్లను ఇండ్లను ముంచేస్తున్నాయని, ప్రకృతి ప్రేమికులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా చెరువు కానీ, కుంట కానీ నిండాలంటే వాటికి అనేకమైన క్యాచ్ మెంట్లు ఉంటాయి. సీజన్లో కురిసిన వర్షాల కారణంగా క్యాచ్ మెంట్ల ద్వారా చెరువులు కుంటలు నిండుతాయి. ఇవి సహజంగా ఏర్పడిన ప్రవాహ మార్గాలుగా ఉన్న నాళాల కారణంగా, చెరువులలో ఎక్కువగా పూడిక చేరదు. కానీ ప్రస్తుతం వరద దాని ఇష్టం వచ్చినట్లు పారి చివరకు చెరువుకు చేరడంతో చెరువులలో కూడిక త్వరగా నిండిపోతోంది. ఇది కూడా ఒక అనర్థంగానే పరిగణించవచ్చు. గ్రామాలు, పట్టణాలు, నగరాలలో లోతట్టు ప్రాంతాలైన చెరువులు, కుంటలు, జలాశయాలకు వానాకాలంలో నీటిని చేరవేసే క్యాచ్ మెంట్లను ఆక్రమించి నిర్మాణాలు ఇష్టారీతిన చేపడుతున్న కారణంగా, వరద నీరు ముందుగా రోడ్లపైకి ఇండ్లలోకి వచ్చి ఆ తరువాతనే దిగువకు వెళుతోంది. దీంతో ఆకాశం నుంచి పడుతున్న వాన నీరు నేరుగా చెరువులు జలాశయాల్లోకి పోకుండా ముందుగా ఊళ్లను ముంచేత్తుతున్నాయని పర్యావరణ వేత్తలు సెలవిస్తున్నారు. చెరువుల ఆక్రమణ... జనావాసాలకు నీటి వనరులుగా ఉంటున్నటువంటి చెరువులను, కుంటలను ఎకరాల కొద్ది ఆక్రమించి భారీ, ఇండ్లు, అపార్ట్మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్ లాంటి నిర్మాణాలను నిర్మిస్తుండడంతో నీరు నిలిచే అవకాశం లేకకొద్దిపాటి వర్షాలకే చెరువులు నిండిపోయి ఇండ్లలోకి వీధుల్లోకి వరద నీరు చేరిపోతుందని, వర్షాకాలం వచ్చినప్పుడల్లా, ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు జలాశయాలుగా విలసిల్లిన చెరువులు ఆక్రమణల కారణంగా ప్రస్తుతం చిన్న చిన్న కుంటలుగా దర్శనమిస్తున్నాయనటంలో ఎలాంటి సందేహం లేదు.అస్తవ్యస్తంగా ఉంటున్న డ్రైనేజీ వ్యవస్థ...దీనికి తోడు గ్రామాలు, పట్టణాలలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో కూడా వరద నీరు ఇళ్లను ముంచెత్తుతోంది. గ్రామాలలో చాలావరకు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో రూపుదిద్దుకోవడం లేదు. జనావాసాల వెంబడి ఒక కందకం లాగా డ్రైనేజీలు నిర్మిస్తున్నారు తప్ప, ఆ డ్రైనేజీ నుంచి వెలువడుతున్న నీరు మరో డ్రైనేజీలోకి వెళ్లే అవకాశాలు లేకుండా నిర్మిస్తున్నారు. అంటే ఓ పద్ధతి ప్రకారం నిర్మితమయ్యే నగరాలలో చిన్న డ్రైన్ ల నుండి ప్రధాన డ్రైన్ లకు అనుసంధానమయ్యే విధంగా నిర్మాణాలు ఉంటాయి, కానీ గ్రామాలు పట్టణాలలో అలాంటి వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచిపోవడం, కొద్దిపాటి వర్షాలకే అవి నిండిపోయి వరద నీళ్లలోకి రావడం అనేది తరచుగా చూస్తున్నాం. ఇదేకాక జనావాసాలు విపరీతంగా పెరిగిపోవడంతోను సిమెంట్ కాంక్రీట్ వినియోగం బాగా పెరిగిపోయి, భూమి మీద పడ్డ వర్షపు నీరు చుక్క కూడా ఇంకిపోకుండా, వరద రూపంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు. జనావాస ప్రాంతాలలో ఆ ప్రదేశం యొక్క భౌగోళిక స్వరూపాన్ని బట్టి, ఇంజనీరింగ్ అధికారులు, ఇండ్ల నిర్మాణాలకు గానీ, శాశ్వత కట్టడాల నిర్మాణాలకు గానీ పలు నిబంధనలతో అనుమతులు మంజూరు చేస్తారు. ఇవేవీ పట్టించుకోని నిర్మాణదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల పట్టణాలు, నగరాలలో ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రకృతి విరుద్ధమైన చర్యలు చేయకుండా, ప్రకృతిని గౌరవిస్తూ, ప్రకృతితో మమేకమై, మానవాళి ప్రశాంతంగా జీవనం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## కిన్నెరసాని వాగు

(మొదటి పేజీ తరువాయి)

వారు సూచించారు. వ్యక్తి గల్లంతయినా కిన్నెరసాని వాగు పరిసరాలలో తహసీల్దార్ సాదియా సుల్తాన్, ఎంపీడీవో రామారావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సర్పంచ్ ఉకే ఈశ్వరి , మండల పరిధిలోని కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, చేరుకొని గాలింపు చర్యలను పర్యవేక్షించారు. చాట్ల. బుచ్చయ్య వాగులో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నాసిరకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం

## శాశ్వత పరిష్కారం చేపట్టాలని డాక్టర్ అల్లిక డిమాండ్

## – బాధితులకు పరామర్శ



**కూసుమంచి, జూలై 29 (మనం న్యూస్)** : కూసుమంచి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నాసిరకంగా నిర్మించడం వల్లనే, లీకేజీ లతో వర్షం నీళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని, వెంటనే బాధితులకు శాశ్విత పరిష్కారం చేపట్టాలని, బి ఎస్ పి రాష్ట్ర నాయకులూ డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం నాడు ఉదయం ఆయన కూసుమంచి లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లో వర్షాలకు ఇబ్బందులు పడుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయనకు బాధితులు తమ గోడు వినిపించారు. అన్నీ ఇళ్లలో సీలింగ్ నుంచి నీళ్లు కారుతున్నాయని తమ గోడు వెళ్ళబోసుకున్నారు , గోడలు తాకితే కరెంట్ షాక్ కోడ్తోంతోందని, వీధి లైట్లు లేవని వాపోయారు , డ్రైనేజీ వెహికల్స్ ఇక్కడకు రావడం లేదని తెలిపారు, ఇళ్లకు ఇప్పటి వరకు కరెంట్ చార్జీలు ఎక్కువ వస్తున్నాయనితమ బాధని తెలిపారు, సగం ఇళ్లకు భగీరథ వాటర్ కనెక్షన్ లేదని, వర్షాలకు ఇళ్లలోకి పాములు వస్తున్నాయని డాక్టర్ అల్లికకు వివరించారు. ఒక సంవత్సరంగా ఒక్క అధికారి గాని, నాయకుడు గాని త సమస్యలు పట్టించుకున్న వారు లేదని చెప్పారు .దీంతో ఆయన వెంటనే కరెంట్ అధికారులకు ఫోన్ చేసి బాధితుల తరపున ఫిర్యాదు చేసారు. వారు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు బి ఎస్ పి కూసుమంచి మండల అధ్యక్షుడు సాయి చరణ్ తదితరులు ఉన్నారు.

# రహదారి సౌకర్యం లేక సాగు నిల్

## అంతర్ జిల్లాల రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతుల డిమాండ్



**తిరుమలాయపాలెం, జూలై 29 (మనం న్యూస్)** :రహదారి సౌకర్యం లేక వందలాది ఎకరాల భూములు సేద్యానికి నోచుకోవట్లేదని వెంటనే పిండిప్రోలు నుండి మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలక్కోయిలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని పిండిప్రోలు రైతాంగం గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో పనిచేసిన పాలకులు వాగ్దానాలు ఇచ్చినప్పటికీ అవి నెరవేరలేదు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హయాంలో ఈ రోడ్డు నిర్మాణం చేపడతామని ఆకేరు పై బ్రిడ్జి కం చెక్ డాం నిర్మించి అంత జిల్లాలకు రహదారి ఏర్పడుతుందని మాటలు చెప్పినప్పటికీ ఆచరణ సాధ్యం కాలేదు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ వాగ్దానాలు చేసినప్పటికీ నెరవేరిపోవడంతో ప్రజలు రైతులు నిరుత్సాహపడుతున్నారు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రజల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణాలు కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేస్తున్నప్పటికీ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో అవసరం ఉన్న రోడ్డుని కాకుండా అవసరం లేని దగ్గర బీటీ రోడ్డు నిర్మిస్తు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పిండిప్రోలు రైతాంగం ప్రజలు ఆరోపిస్తున్నారు. పిండిప్రోలు బస్టాండ్ సెంటర్ నుంచి చిలకోయలపాడు కి సుమారు 15 కిలోమీటర్ల దూరం ఉండగా గతంలో ఆర్ అండ్ బి అధికారులు సర్వే చేసి కొలతలు వేశారు కానీ రోడ్డు నిర్మాణం చేయకపోకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వందలాది ఎకరాల భూములను సేద్యం చేయట్లేదు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లయితే రైతులు పంటలు పండించుకొని వారి ఆర్థికంగా అభివృద్ధి అభివృద్ధి చెందుతారు ఈ రోడ్డు నిర్మాణం చేపడితే సన్న చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

## ఘనంగా పీర్ల పండుగ



**నేలకొండపల్లి, జూలై 29 (మనం న్యూస్)** :నేలకొండపల్లి, సూర్దేపల్లి గ్రామంలో మొహరం సందర్బంగా పీర్ల పండగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వీధి వీధిన తిరుగుతూ ఘనంగా పీర్ల పండగ నిర్వహించారు. ముజావర్లు ఎస్కే జాన్మియా .జమాల్ సాబ్ .ఎస్కే పెంటి సాహెబ్. ఎస్కే మున్న ముస్లింలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఏలూవారి గూడెం

## ప్రజల సంక్షేమమే నా ధ్యేయం : సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూలై 29 (మనం న్యూస్)** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా పెద్ద గ్రామ పంచాయతీలను పరిపాలన సౌబల్యం కోసం 500 జనాభా కలిగిన గ్రామాలను గ్రామ పంచాయతీగా గుర్తించి మన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయగా మండల పరిధిలోని ఏలూవారి గూడెం గ్రామం బీరోలు పంచాయతీ పరిధిలో ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో ఏలూవారి గూడెం గ్రామం నూతన పంచాయతీగా ఏర్పడి నుండి పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సహకారంతో గ్రామంలో సుమారు 40 లక్షల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు సైడ్ కాల్వల నిర్మాణం ఊర బాయి వాగు పై 10 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం గ్రామం లో 20 మందికి దళిత బంధు నూతన గ్రామపంచాయతీ వైకుంఠధామం పల్లె ప్రకృతి వనం నర్సరీ దళిత కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని ఆయన తెలిపారు. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఏలూవారి గూడెం గ్రామపంచాయతీ ప్రజల సంక్షేమమే నా దేయమని సర్పంచి దేవరం దేవేందర్ రెడ్డి అన్నారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంతోపాటు పాలేరులో కందాల ఉపేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన వివరించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ గాజుల ఉపేందర్ ఉన్నారు.

# దామల్ల నవీన్ కు వైద్యం కోసం సహాయం చేయండి

## మతిస్థిమితం లేని భార్య, చిన్నపిల్లలతో అనాధలుగా మారిన కుటుంబం



**కూసుమంచి, జూలై 29 ( మనం న్యూస్ )** :కూసుమంచి మండల కేంద్రానికి చెందిన దామళ్ళ నవీన్ గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఉన్నాడు .శుక్రవారం నాడు ఉదయం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా 48 గంటలు గడిస్తే గాని ఆరోగ్య పరిస్థితి చెప్పలేం అని వైద్యులు ,కుటుంబ సభ్యులకు తెలిపినారు .కావున... వైద్య ఖర్చుల రీత్యా వారిది చాలా పేద కుటుంబం అని మనందరికీ తెలిసిందే. తను ఇప్పుడు ఈ పరిస్థితి లో ఉండటానికి కారణాలు అనేకం కావొచ్చు. కానీ నవీన్ కు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు . భార్య ఆరోగ్యం అంతంత మాత్రమే పూర్తిగా ఆమెకు మతిస్థిమితం ఉండదు .వారిని దృష్టిలో పెట్టుకొని నవీన్ ఆరోగ్యంనికి ఆర్థిక సాయం చెయ్యాలని ,తోటి మిత్రులు .కుటుంబ సభ్యులు. బంధువులు కోరుతున్నారు. మనలో ఒకడిగా ఉన్న వ్యక్తి ఈ స్థితిలో ఉంటే మనం సాయం చెయ్యటం చాలా మంచి విషయం ఆవుతుంది .అందరూ తోచిన సాయం చేస్తారని ఆశిస్తున్నా ము ,ఎంత అయినా కానివ్వండి ఈ అకౌంట్ నెంబర్ కు , 9848177853 దామళ్ళ రమేష్ , ఫోన్ పే కాని, గూగుల్ పే కానీ ,అకౌంట్ పే కానీ ,చేయగలరు , ఈ నెంబర్ కు మీ సహాయం అందించగలరు.

# 200 ఎకరాలలో నష్టపోయిన రైతులు

## ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**కూసుమంచి, జూలై 29 (మనం న్యూస్)** : కూసుమంచి మండలంలో ఏకదాటిగా కురిసిన వర్షానికి ,పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో ,వాగుకు ఇరువైపులా ఉన్న సుమారు రెండు వందల ఎకరాల్లో ఇసుక మేటలు పెట్టాయిని జిల్లా తెలుగుదేశం నేత కోటి తెలిపారు. శనివారం నాడు ఆయన పాలేరులు తట్టు పరివాహ ప్రాంతాన్ని విస్తృతంగా పర్యటించారుశనివారం నాడు ఆయన పాలేరు పరివాహక ప్రాంతాన్ని విస్తృతంగా పర్యటించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . పాలేరు చుట్టుపక్కల పరివాహ ప్రాంతాల్లో అకాలంగ కురిసిన తుఫాను వల్ల , రైతులు వేసిన పంటలు నష్టపోగా, భూముల్లో ఇసుక మేటల కారణంగా పనికిరాకుండా పోయాయని , ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు . రైతులు , రైతులు కూడా ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఆదుకుని, నష్టపోయిన రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ,తెలుగుదేశం నేత కోటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , కూసుమంచి మండలం తెలుగుదేశం పార్టీ నుండి విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యే చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోటేశ్వరరావు కోరారు.

# ఊడుగు వెంకటేశ్వర్లు ని పరామర్శించిన కందాల



**కూసుమంచి, జూలై 29 ( మనం న్యూస్ )** :కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామ ఎంపీటీసీ ఉడుగు జ్యోతి భర్త వేంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వేంకటేశ్వర్లుని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఇంటూరి శేఖర్ . మండల పార్టీ కార్యదర్శి ఆసిఫ్పాషా.మల్లెడు వెంకన్న , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలు సోదరులకు మొహరం శుభాకాంక్షలు

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డి



**తిరుమలాయపాలెం, జూలై 29 (మనం న్యూస్)** :ముస్లింలు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి తెలిపారు. నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుందన్నారు. త్యాగాలకు గుర్తుగా ₹రాష్ట్రవ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రం ను నిర్వహిస్తున్నారని మాధవి రెడ్డి తెలిపారు. పీర్ల పండుగ' పేరుతో తెలంగాణలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలిచిందన్నారు. గంగా జమున తెహజీబ్ కు ప్రతీకగా నిలిచి, దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నింపుతున్నదన్నారు

## 31న మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని శాంతియుత ర్యాలీ



**మధిర, జూలై 29(మనం న్యూస్ ):** మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా సాధారణ ప్రజలపై, క్రైస్తవులపై, బలహీన వర్గాలపై, మహిళలపై, అత్యాచారాలు హత్యలు ,పసిపిల్లలపై హత్యలు ఆస్తుల ధ్వంసం చర్చిలు మరియు ఇతర దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని శనివారం జిలుగుమాడు గ్రామంలో హల్లెలూయ ప్రార్థన మందిరంలో పాస్టర్ జోసెఫ్ జయ కుమార్ అధ్యక్షతన జరిగిన మూడు పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు దయాకర్ , ఏసురత్నం ,జాన్ వెస్లీలు మాట్లాడారు. సోమవారం 31 –7– 2023 తేదీన ఉదయం 10 గంటలకు జిలుగు మాడు దగ్గర ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జరగబోయే శాంతియుత ర్యాలీలో మధిర మండలంలో గల అన్ని క్రైస్తవ సంఘాల సేవకులు ,విశ్వాసులు పాల్గొని శాంతిస్థాపనకై కదిలి రావాలని కోరారు . ఈ సమావేశంలో పాస్టర్లు ఆనందరావు, సత్యానందం, జాన్ పీటర్ ,డేవిడ్ ,ఎస్కేల్, రవికుమార్, ఆదామ్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు ఉపసర్పంచ్ మధ్యాహ్న భోజనం అందజేత

**ఏన్కూరు, జూలై 29(మనం న్యూస్):** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 24 రోజులుగా రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు ఆరికాయలపాడు గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు మధ్యాహ్న భోజన ప్యాకెట్లను అందజేశారు. శనివారం కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి, వారికి సంఘీభావం తెలియజేశారు. మండల పరిధిలోని 25 గ్రామపంచాయితీలకు చెందిన సుమారు 50 మంది కార్మికులకు శనివారం మధ్యాహ్నం భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని,వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని, ప్రమాదవశాస్తు మరణించిన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల రూపాయల నష్టపరిహారం



ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు అద్దంకి ముత్యాలరావు, ఇల్లూరి బిక్షం, మేడి రాము, బూరుగు గాంధీ, పూర్ణ కంటి కోటేశ్వరరావు, కొరకొప్పుల కమలమ్మ, లేళ్ల సైదులు, బీరెల్లి రవి, కురివెళ్ల గోపయ్య, అంజిబాబు, రవి, సుక్కు, రాంజీ, వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే మున్సిపాలిటీ.. అభివృద్ధి మాత్రం శూన్యం

### తాగునీటి సమస్య, పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం పట్టించుకోని అధికారులు

### మూడో వార్డు అంబర్ పేటలో పది రోజుల నుండి తాగునీటి సరఫరా లేక ఇక్కట్లు




**మధిర, జూలై 29 (మనం న్యూస్) :** పేరుకు మాత్రమే మధిర మున్సిపాలిటీలోని మూడో వార్డు అంబర్ పేట, కానీ మూడో వార్డులో అనేక సమస్యలతో సతమతమవుతున్నారు ప్రజలు.ఏ అధికారి కూడా తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. గత పది రోజులుగా వార్డులో త్రాగునీరు సమస్య ఉంటే ఏ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించడం లేదు. మరమ్మతులకు చర్యలు తీసుకోవడం లేదు. వర్షం కారణంగా రోడ్లన్నీ నీటితో నిండిపోయి వాన నీరు మురికి గుంటల్లో, కాలువల్లో నిలిచిపోవడం వలన విపరీతంగా దోమలు వస్తున్నాయి. వాటి వలన ప్రజలు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు బారిన పడే అవకాశం ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బురద తెలంగాణగా మార్చారు : టిడిపి

**మధిర,జులై29(మనం న్యూస్):** తెలంగాణలో టిఆర్ యస్ అధికారంలోకి వచ్చిన అనంతరం(2014)రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరం గురించి అనేక సార్లు మాట్లాడుతూ గత పాలకులకు అసలు బుర్ర వుందా?ఈ రోడ్లు ఏంది?ఈ ట్రాఫిక్ ఏంది?ఈ డ్రైనేజ్ వ్యవస్థ ఏంది?అంటూ విమర్శలు చేసి,హైద్రాబాద్ ను ఎలా తీర్చిదిద్దుతామో ఇక చూడండని గొప్పలు పోవటం జరిగిందని ,అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలైనా హైద్రాబాద్ పరిస్థితి ఎంత దారుణంగా వుందో ప్రజలందరూ చూస్తున్నారని టి.డి.పి రాష్ట్ర నాయకుడు చేకూరిశేఖర్ బాబు ధ్వజమెత్తారు. మధిర నియోజకవర్గ టి.డి.పి కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వంగాల రావుకోటి,ఐ–టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేమూరిసునీల్,మధిర రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు,పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు తదితరులతో కలసి విలేకర్లతో మాట్లాడారు.ఈ సందర్భంగా టి.డి.పి నాయకులు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ మరియు మండలాల పరిధిలో వర్షాకాలం రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.మధిర మున్సిపాలిటీ మరియు మండల పరిధిలో కొత్త రోడ్ల నిర్మాణానికి సమయం పడితే



కనీసం ఇప్పుడు వున్న రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. అలానే మంచినీటి సరఫరాపై దృష్టి సారించాలని వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని బ్లీచింగ్ పౌడర్ వాడేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మహిళా రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి.రాణి,మధిర రూరల్ మండల నాయకులు దేవభక్తునివెంకట్,పట్టణ నాయకులు గడ్డంరమేష్,వనమావెంకట్,గడ్డంవల్లిఖార్జునరావు,మహిళా నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి,బి.సి.సెల్ నాయకులు నాగులవంచ శ్రీనివాసరావు, మేడావెంకటేశ్వరావు, పాశం రామనాధం తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

### – ఎంపీపీ ఆరేం వరలక్ష్మి



**ఏన్కూరు, జూలై 29(మనం న్యూస్):** భారీ వర్షాల మూలంగా వరదలతో నీట మునిగిన, కొట్టుకుపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.. భారీ వర్షాలతో పంట నీట మునిగిన రైతులను ఆదుకోవాలని, వారి పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు నీట మునిగిన పత్తి పంట ఇంకా వరద నీటిలోనే ఉన్నాయని, మొక్కలు ఎదుగుతాయో లేదోనని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణ సాయం కింద రూ. 15 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. భారీ వరదలతో కొట్టుకుపోయిన, దెబ్బతిన్న రహదారులను తక్షణమే మరమ్మత్తులు చేసి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. గాలి దుమారంతో కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం డబుల్ బెడ్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టించి ఇవ్వాలన్నారు. .

## దళితుల అభ్యున్నతి కేసీఆర్‌తోనే సాధ్యం

### దళిత బంధు దేశానికే ఆదర్శం

### జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు



**బోనకల్, జూలై 29 (మనం న్యూస్) :** దళితుల అభ్యున్నతి కేసీఆర్‌తో నే సాధ్యమని జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మండలంలని జానకిపురం తేజ ఫంక్షన్ హాల్ లో జరిగిన బోనకల్ ఎస్సీ సెల్ విస్తృత స్థాయి గద్దల వెంకటేశ్వర్లు, బోనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంగల కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిన తరువాత 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో అభివృద్ధికి నోచుకోని దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్పు, గురుకులాలు, దళిత బంధు లాంటి గొప్ప గొప్ప పథకాలు ప్రవేశపెట్టి దళితుల తలరాతలను మార్చారని అన్నారు. రానున్న కాలంలో కేసీఆర్‌కు మనమందరం అండగా ఉండాలని, భవిష్యత్తులో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



## తూటి కుంట్లలో సిఎస్‌సి హెల్త్ కేర్ వారి వైద్య శిబిరం

**బోనకల్, జూలై 29 (మనం న్యూస్) :** మండలంలోని తూటి కుంట్ల గ్రామపంచాయితీ ఆఫీసు నందు సిఎస్‌సి వారి హెల్త్ కేర్ క్యాంపు ని శనివారం సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, బోనకల్ ఎంపీపీ సౌభాగ్యమ్మ ప్రారంభించారు . ఈ శిబిరంలో దాదాపు 50 రకాల పరీక్షలు నిర్వహిస్తూ, వైద్య పరీక్షలను లేబర్ కార్డు కలిగి ఉన్నవారికి ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. క్యాంప్ ఇంచార్జ్ జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్నవారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్ సాయికిరణ్ ఎండీ, వారి బృందం చేస్తున్న వైద్య సేవల గురించి అభినందించారు. అలాగే వైద్య శిబిరానికి కావాల్సిన సౌకర్యాలను సర్పంచ్ ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య, పార్టీ సభ్యులు కంకణాల గోపాలరావు, ఫణితి సౌర్యమ్మ లేబర్ కార్డు సభ్యులు పాల్గొన్నారు. వందమంది లేబర్ కార్డుదారులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పాయం



**పినపాక, జులై 29(మనం న్యూస్) :** పినపాక మండలం గోదావరి ముంపు ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. పినపాక మండలంలోని సింగిరెడ్డిపల్లి, చింతల బయ్యారం,వెంకట్రావు పేట, జగ్గారం గ్రామాలలో పర్యటించారు. సింగిరెడ్డిపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి కోతకి గురైన వంతెనను పరిశీలించారు. గ్రామాలలోని వీధులను సందర్శించి ముంపు ప్రాంత ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోదావరి వరదలో మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. గోదావరి వద్ద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతున్న కారణంగా అధికారులకు ప్రజలు సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచనలు చేశారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# వరదలు తగ్గేవరకు పునరావాస కేంద్రంలోనే ఉండాలి : తహశీల్దార్



**పినపాక, జులై 29(మనం న్యూస్ ) :** గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ ఉందని గోదావరి వరద తగ్గేవరకు పునరావాస కేంద్రంలోని ప్రజలు ఉండాలని పినపాక తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్ర శేఖర్, ఎంపీఒ వెంకటేశ్వర్లు తెలియజేశారు. పినపాక మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో పునరావాస కేంద్రం వద్ద వారు మాట్లాడారు. వరద ముంపు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లుగా తెలియజేశారు. ఇప్పటికే చింతల బయ్యారం, రావిగూడెం గ్రామాలలో నుండి ప్రజలను సుమారు 700 మందికి పైగా పునరావాస కేంద్రానికి తరలించినట్లుగా తెలియజేశారు. టీ కొత్తగూడెం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో ముంపు ప్రాంత ప్రజలను చేపర్ల, జానంపేట పునరావాస కేంద్రాలకు తరలించినట్లుగా తెలియజేశారు. రాత్రి లోపు గోదావరి నీటిమట్టం పెరిగితే మరి కొన్ని ప్రాంతాల ప్రజలను కూడా తరలించడానికి మండల సిబ్బంది, అధికారులు సంసిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. అనంతరం పునరావాస కేంద్రం వద్ద మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మూడు రకాల కూరలతో భోజనాన్ని సైతం ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు. ప్రజలెవరు అధైర్యపడవద్దని వరదలు తగ్గేవరకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వీర భద్రం, పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టుతున్నారు.

# రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సదస్సును విజయవంతం చేయండి

## కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి



**కల్లూరు, జూలై 29 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలు, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, నిర్ణయాలు వంటి తదుపరి అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా జూలై 31న సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో జరిగే రైతు సదస్సుకు రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు అవగాహన సదస్సుకు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముక్కా శ్రీకర్ గౌడ్ ఆదేశాల మేరకు మండలాల వారిగా రైతన్నలు కిసాన్ సదస్సుకు తరలి వచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇక్బాల్ సింగ్ కైరా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు సోదరులు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందని,రైతు సమస్యలపై ప్రభుత్వాల పనితీరును, పరిష్కారం కోసం ఏ విధంగా పోరాడలో కిసాన్ కాంగ్రెస్ దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జ గాని శ్రీలత, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వణుకూరి నరసింహారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ, గ్రామ కిసాన్ అధ్యక్షులు అబ్బూరి మార్కండేశ్వర రావు, వెలమరెడ్డి వెంకటరామిరెడ్డి, దొడ్డి ఏసు రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యరమల నర్సిరెడ్డి, పెనుగొండ సుధాకర్, గ్రామ కిసాన్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో పంచాయతీ కార్మికుల నిరసన



**దమ్మపేట, జూలై 29(మనం న్యూస్):** దమ్మపేటదమ్మపేట మండలంలో 31 గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా ఈరోజు సేవాభావంతో అన్ని గ్రామ పంచాయతీల్లో నల్ల బ్యాడ్జీలు తో నిరసన తెలియజేసుకుంటూ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులను స్వచ్ఛందంగా చేయడం జరిగింది అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు వ్యాపించకుండా సమ్మె కొనసాగించుకుంటూనే వారు కార్యక్రమం చేయడం జరిగింది ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచించి రేపు 31 వ తారీకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం ఉన్నది కాబట్టి ఆ సమావేశంలోనే పంచాయతీ కార్మికుల గురించి ఒక నిర్ణయం చేసి సమ్మెను విరమింప చేసే దిశగా ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన హక్కులను ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో 31 గ్రామపంచాయతీ కార్మికులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు

# పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమం



**దమ్మపేట, జూలై 29(మనం న్యూస్):** దమ్మపేట మండలంలోని 31 గ్రామపంచాయతీలలో జిల్లా కలెక్టర్ ఆదేశాను సారంమరియు పంచాయతీ అధికారులు ఆదేశాలు ననుసరించి మండలం లోని 31 పంచాయతీ లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది.. ఈ సందర్భంగా ఎంపీ ఓ రామారావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సమ్మె బాట పడటంతో ఇన్ని రోజులుగా పారిశుధ్య కార్యక్రమాలు జరగలేదని ఆయన తెలియజేశారు అలాగే ప్రతి ఒక్క పంచాయతీ కార్మికులు విధులు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ వడ్డెర సంఘం ఆత్మ గౌరవ భవన సముదాయ ట్రస్ట్ సరుకులు పంపిణీ

**దమ్మపేట, జూలై 29(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం//జరిపాటి సత్యనారాయణ రాజు, ఎత్తరి అంతయ్య పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని వడ్డెర సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో అశ్వరావుపేట మండలంలో వర్షాల కారణంగా ఇంట్లో గడవని నిరుపేద వడ్డెరవృద్ధులకు భర్త లేని ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు బియ్యం కూరగాయలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తేపర్ల దుర్గారావు బోదాసు కనకరాజు తమ్మిశెట్టి శ్రీను అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డెర కులంలో ఇప్పటి కూడా రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉందని, దారిద్ర్య రేఖకు దిగువున తొంభై శాతం వడ్డెర కులంలో ఉన్నారని,కాయ కష్టం చేసినా బ్రతుకులు మరే అవకాశం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగముత్యం ఐరగదాండ్ల రాంబాబు, వల్లెపు శీను,వినాయకపురం గ్రామ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వరరావు శివరాత్రి కొండయ్య చింతల సాంబశివరావు గండికోట కొండ కుంచపు వెంకటేశ్వర్లు శెట్టి రాజు బోగుల ప్రేమ్ కుమార్ విడగొట్టు మహేష్ పాల్గొన్నారు

# పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీపీ జల్లిపల్లి



**అశ్వారావుపేట టౌన్. జూలై 28(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట గ్రామ పంచాయతీ లో గత 24 రోజులుగా పంచాయితీ పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున గ్రామంలోని చెత్త పేరుకుపోయింది. శనివారం పారిశుధ్య కార్మికులు నల్ల బడ్జీలతో నిరసన తెలుపుతూ గ్రామంలోని చెత్తను తొలగిస్తున్నారు. అలాగే పంచాయితీ వారు జేసీబీ. సహాయంతో చెత్తను తొలగించటం జరుగుతుంది. వర్షాల వల్ల వీధులలో చెత్త ఎక్కవగా ఉండడంతో ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా పారిశుధ్య పనులను ఎంపిపి శ్రీరామమూర్తి పరిశీలించి బ్లీచింగ్ చల్లించారు. ఉట్లపల్లి లోని అంకమ్మ చెరువు ను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎంపిడిఓ శ్రీనివాస రావు,ఈఓ హరికృష్ణ, పేరాయ గూడెం సెక్రెటరీ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**దమ్మపేట, జూలై 29(మనం న్యూస్):** దమ్మపేట మండలం దుర్గం గొల్లగూడెం ఆశ్రమం పాఠశాలలో మరియు పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ముందస్తుగా సీజన్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాన్ని డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు ఏమైనా జ్వరాలు అనారోగ్య సమస్యలు ఉన్నాయా టెస్టులు నిర్వహించి వారికి కావలసిన మందులను ఇవ్వడం జరిగింది వర్షాకాలం హాస్టల్లో అధికంగా వ్యాధుల ప్రబలే అవకాశం ఎక్కువ ఉన్నందున హాస్టల్లో పిల్లలు పరిశుభ్రంగా ఎలా ఉండాలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి హెచ్ఈఓ సత్యనారాయణ హెచ్ఏ,అర్జ . అమూల్య ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు బ్యాక్టీరియా ప్రభలే అవకాశం

### తీసుకోవాల్సిన జాగ్రత్తలివే...

### ఇల్లందు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్



**ఇల్లందు, జూలై 29(మనం న్యూస్) :** కొద్ది రోజులుగా ఎడతెరిపి లేని వానలు కురుస్తున్నాయి. ఈ సమయంలో ప్రతి ఒక్కరు తీసుకోవలసిన జాగ్రత్తలను ఇల్లందు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ శనివారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకోవాలి. ఉతికిన ఆరిన బట్టలు మాత్రమే వాడాలి. తడి బట్టలు వాడకూడదని వాటిలో ఫంగస్ బ్యాక్టీరియా ఫామ్ అయి అనేక రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని, ఒంటి శ్రద్ధతో పాటు పరిసర ప్రాంతాలలో శ్రద్ధ పెట్టాలని, పరికరాలను శుభ్రం చేసుకోవాలని అవి శుభ్రం చేసుకోకపోతే ముఖ్యంగా మలేరియా డెంగు వ్యాధులతో పాటు నీళ్ల మారడం వల్ల టైఫాయిడ్ పచ్చకామెర్లు వీటితో పాటు పొంచి ఉన్న ప్రమాదకరమైనటువంటి వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని వారు వివరించారు. దీనితో ప్రభుత్వం కూడా అప్రమత్తం అయ్యి లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజల సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే ఈ వర్షాల కారణంగా కొంత అనారోగ్యం ఏర్పడుతుంది. ఇందుకోసం కొన్ని చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి రోగం మనల్ని దరి చేరకుండా ఉంటుందని తెలిపారు.

**కొన్ని చిట్కాలు...**

ఎక్కువగా వర్షంలో తడవకుండా ఉండడం వలన చాలా వరకు మీరు కొన్ని రకాల వ్యాధుల నుండి బయట పడవచ్చు. జలుబు, దగ్గు చిన్న పాటి జ్వరం వస్తూ ఉంటాయి. ఇలాంటప్పుడు ప్రతి రోజూ ఎక్కువ సార్లు బాగా కాచి వడపోసిన నీటిని తాగుతూ ఉండాలి. ఎటువంటి పరిస్థితులలో మంచి నీటిని డైరెక్ట్ గా తీసుకోవడం మంచిది కాదు. సీజన్తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్లనుకలిగిస్తాయి. ఆహారపు అలవాట్లను కూడా కొంచెం మార్చుకోండి... వేడి పదార్ధాలను ఎక్కువగా తీసుకోండి. ఆహారాన్ని ఫ్రెష్ గా ఉంచుకోండి. నిల్వ ఉన్న పదార్ధాలను తింటు ఇన్ ఫెక్షన్ వచ్చి రోగ నిరోధక శక్తి తగ్గే అవకాశం ఉంది.ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి కాబట్టి బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. కట్ చేసిన పండ్లను వెంటనే తినేయండి. నిల్వ ఉంచుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారు. నీరు నిల్వ ఉండకుండా మీ చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి. దీంతో కొంతవరకు వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత వేడి నీళ్లతో చేతులు కడుక్కోండి.వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం. జ్వరం వచ్చి రెండు రోజుల వరకు తగ్గకుండా ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించండి. ముఖ్యంగా వర్షాకాలంలో కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్ తీసుకోవడం చాలా ప్రమాదం.వేడి సూప్లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్ని పొందండి అని సూచనలు సలహాలు చేశారు...

# గని ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి



**ఇల్లందు, జూలై 29 (మనం న్యూస్) :** ఇల్లందు 24 ఏరియా లో మొహర్రం నాడు సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగులకు జియం జాన్ ఆనంద్ ఇతర అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందు లో దాదాపు 37మంది పురుషులు 6గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది ఉన్నట్లు చరిత్ర చెబుతుంది అలాగే ఆరోజులలో సింగరేణిలో పనిచేయడానికి ఎవరు పెద్ద కులాల వారు ముందుకు రాని పక్షంలో ప్రాణాలకు విలువ ఇవ్వని ఇతర రాష్ట్రంలోని నివసిస్తున్న ఉత్తర ప్రదేశ్ నుండి పాసి కులస్తులను ఇతరులను తీసుకొచ్చి బొగ్గు వెలికితీత పనులకు వాడుకున్నట్లు ఈ 43 మంది లో ఆరుగురు పాసికులస్తులు అసువులు భాసినట్లు సింగరేణి చరిత్ర చెబుతుంది. ఇందులో భాగంగా ప్రతి ఏట వారి జ్ఞాపకార్థం మొహరం నాడు గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. నాడు వారు వేసిన బాటలు నేటి భావితరానికి నాంది అయ్యాయి. ఆనాడు 1886సం.లో డా.కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొనడం జరిగింది. అప్పుడు ఉన్న బ్రిటీషర్స్ దక్కన్ కంపెనీ పేరా 1889 సం.లో ఇక్కడ బొగ్గు బావులు తవ్వడం ప్రారంబించి మెుట్టమొదటి సారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49సం.రాలు పనిచేస్తూ ఉన్న క్రమంలో దురదృష్ట వశాత్తు 1938 సం.మార్చి 12వ తేదీ ఒక పెద్ద ప్రమాదం సంభవించింది. అనాడు ఈ బ్రిటిషర్స్ కింగ్ సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ స్ట్రట్ ఇంక్లైన్ కు దగ్గరగా 100మీ.లోతులో ఉన్న దానిని 1937సం.నాడు ప్రారంభించి 9నెలలుగా పనిచేస్తున్నారు. ఆ సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేయడం జరిగింది. ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పై నుండి బోర్వెల్ వేసి దాని ద్వారా మట్టి నీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938మార్చి 12వ తేదీ దాదాపు రాత్రి 11గంటలకు ఇక్కడ ఈ ప్రదేశంలో ఉన్న గనుల మేనేజర్ ఆర్.ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుగుతున్న తరుణంలో అక్కడ ఒక పెద్ద బండ కూలడంతో కార్బన్ మోనాక్సైడ్ బయటకు వచ్చి గోడలు పడిపోవడం జరిగింది అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు వెంటనే వెలువడిన విషవాయువుని పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యము మొహర్రం పండుగ నాడు సెలవుదినంగా ఇల్లందు ఏరియా లో శుక్రవారం వారాంతపు సెలవు దినంగా ప్రకటించింది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో యస్ వోటు జి.యం. మల్లారపు మల్లయ్య, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్ రావు, డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు,(డి.జి.యం) విజయ శేకర్ బాబు, ఇతర అధికారులు బాలాజీ నాయుడు, మహేష్, యూసఫ్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు...

# కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్

**ఇల్లందు, జూలై 29(మనం న్యూస్) :** కార్పొరేట్ సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి శనివారం ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ప్రాజెక్ట్ అధికారి ప్రహల్లాద్ ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా, రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, అలాగే వర్షం కారణంగా బొగ్గు ఉత్పతి లో ఎలాంటి ఆటంకం రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలనుఅధిగమి0చాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్వే అధికారి నరేష్,సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రేష్ట హాస్పిటల్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహనా సదస్సు



**ఇల్లందు, జూలై 29 (మనం న్యూస్):** ఇల్లందు గోవింద్ సెంటర్ పెన్షనర్ పెన్షనర్ భవన్లో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బివిఆర్ ఆదేశానుసారం ఇల్లందు మండల అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం ఖమ్మం శ్రేష్ట హాస్పిటల్ సీనియర్ వైద్యుల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా డెంగ్యూ. మలేరియా. డయేరియా. వంటి వ్యాధులు ప్రగల్బకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి ఏ రకంగా వైద్యం చేయాలి, అనే అంశాలపై సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా వారం పది రోజుల నుండి ఎడతెరిపి లేని వానలు కురుస్తున్న తరుణంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే సదుద్దేశంతో గ్రామీణ వైద్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా కమిటీ మెంబర్స్ వీరేష్ కుమార్, పురుషోత్తం, సతీష్, కాంతారావు, లతోపాటు ఇల్లందు మండల గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడవల్లి గృహంలో 'తీన్మార్ మల్లన్న'



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 (మనంప్రతినిధి):** పాలక ప్రభుత్వమైన బిఆర్ఎస్ పై నిత్యం తన ఛానల్ 'క్యూ' న్యూస్ లో నిప్పులు చెరిగే ప్రముఖ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న శనివారం టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ గృహానికి విచ్చేసారు. భద్రాచలం ముంపు గ్రామాలను పరిశీలించిన తీన్మార్ మల్లన్న తిరుగు ప్రయాణంలో ఎడవల్లి కృష్ణను పాల్వంచ లోని ఆయన స్వగృహంలో కలిసారు. ఈ సందర్భంగా ఎడవల్లి తీన్మార్ మల్లన్నకు స్వాగతం పలికి శాలువా,పులబోకేతో సన్మానించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలం పుంజుకుంటోందని,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని, కెసిఆర్ ప్రభుత్వానికి సమాధానం చెప్పేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, డైనమిక్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న కెసిఆర్ అవినీతి పరిపాలనను తన యూట్యూబ్ చానెల్ ద్వారా ప్రతినిత్యం ప్రజలకు తెలియచేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఓబిసి పట్టణ అధ్యక్షులు చారి, చంద్రగిరి సత్యనారాయణ, ఎస్ కె షఫీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో నాటు వేసిన కాంగ్రెస్ నాయకురాలు భానోత్ విజయలక్ష్మి



**ఇల్లందు జూలై 28 (మనం ప్రతినిధి):** టేకులపల్లి మండలంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయలక్ష్మి పర్యటించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతు కృషిగా శనివారం కొమ్ముగూడెం మంగ్య తండా, రైతులతో మమేకమై పొలంలో నాటు వేసారు, వారి క్షేమ సమాచారాలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తారని వారికి వివరిస్తూ కాంగ్రెస్ వల్ల వారి సమస్యలు తీరుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ కిషన్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసి సెక్రెటరీ,గ్రామ పెద్దలు భూఖ్యా రమేష్, మాలోత్ రామచందర్, భూక్యా శిబాన్,బలరాం, లాలు,నీలా తదితరులు పాల్గొన్నారు...

# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన సిపిఐ బృందం

### ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**భద్రాచలం, జూలై 29( మనం న్యూస్):** గోదావరి వరదల సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా భద్రాచలం పట్టణంలో గోదావరి వరద బాధితులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, పట్టణ సమితి బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో సీజనల్ వ్యాధులు,అంటూ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.పునరావాస కేంద్రాల్లో ప్రజలు సమయానికి భోజనం సరిగా అందటం లేదని సౌకర్యాలు కల్పించడంలో జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు పునరావాస కేంద్రాల్లో పాలు. బ్రెడ్ .జెట్ కాయిల్స్. దోమతెరలు పంపిణీ చేసి వరద బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి 25 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ.బత్తుల నరసింహులు. మీసాల భాస్కరరావు. లంకపల్లి విశ్వనాథ్ .ఎస్ వి ఎస్ నాయుడు. డానియల్ ప్రదీప్. మారెడ్డి గణేష్ .కొలిపాక శివ. శోభన్. గుంజ బాబు ఉన్నారు.

# బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ముత్యాల వెంకటేశ్వరరావు



**మణుగూరు, జూలై 29 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, గతంలో బీజేపీ పార్టీ నందు మండల, జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తూ బీజేపీ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన మణుగూరు మున్సిపాలిటీ, పాత మణుగూరు వార్డుకు చెందిన ముత్యాల వెంకటేశ్వర రావు కు , బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు.సత్యనారాయణ (చిన్ని) నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా , ముత్యాల. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, నా పై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించి, నన్ను ప్రోత్సహించి నందుకు, పినపాక నియోజక వర్గం లో పార్టీ గెలుపునకు కృషి చేస్తానని చెబుతూ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్ని ముత్యాల వెంకటేశ్వర రావు కు బాధ్యతలు అప్పగించటం పట్ల పినపాక నియోజక వర్గ బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ వల్లభనేని



**మణుగూరు, జూలై 29 (మనం న్యూస్) :** మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆకర్షితులై మాజీ ఎంపీటీసీ వల్లభనేని రమణ బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుంది అన్నారు ప్రవక్త పథకాలను గడపగడపకు చేర్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు బిఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు పెడుతున్నారని అన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..

### టిడిపి మండల అధ్యక్షుడు సిరి శెట్టి కమలాకర్..

**కరకగూడెం జూలై 29 (మనం న్యూస్):** గత రెండు రోజుల క్రితం వర్షాలతో వరదలతో నష్టపోయిన వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం అందించాలని కరకగూడెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సిరి శెట్టి కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కరకగూడెం పంచాయతీలో. వెంకట్రామపురం. మోతే. రఘునాథపాలెం గ్రామపంచాయతీ లోని నర్సంపేట కాలనీ, తాటి గూడెం, కరకగూడెం. 15 ఇల్లు నీట మునిగి ఆస్తి నష్టం తో పాటు మూగజీవులు కూడా వరదకు కొట్టుకుపోయాని. చిరుమల్ల బ్రిడ్జి కి రెండుపక్కల గండి పడిండి అవతల ఉన్న సుమారు 8గ్రామాలకు రవాణా పూర్తి గా స్థంబించి పోయింది కావును, ఇది వ్యవసాయ సీజన్ వారికీ ఎరువులు తెచ్చుకోవాలి అన్న ఇబ్బంది ఉంది కావున ప్రభుత్వం వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. పద్మపురం దగ్గర ప్రధాన రోడ్డు కూడ పూర్తిగా కోతకు గురి అయింది.కరకగూడెం మండల వ్యాప్తంగా కరకగూడెం మండల



వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్. పాయం లక్ష్మి నారాయణ.గుండ్ల సంతోష్ ,విసం సత్యనారాయణ.రాధకృష్ణ గుండ్ల వీరయ్య. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరం



**కరకగూడెం జూలై 29 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నాలుగు రోజుల కురిసిన భారీ వర్షాలకు నిరాశ్రయులు అయిన వరద బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఉన్న మోతే వెంకటరావుపేట నర్సంపేట కాలనీ వరద బాధితులకు తాసిల్దార్ ఉషా శారద పర్యవేక్షణలో ప్రభుత్వ వైద్యాధికారి కారం మధు వైద్య శిబిరం నిర్వహించారు. 113 మందికి పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలు తగ్గిన నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రజలు అంటువ్యాధులు ప్రజలకు ఉన్న తగు చర్యలు తీసుకోవాలని చుట్టుపక్క ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాశీ చల్లాల్సిన నీటిని మాత్రమే తాగాలని వారన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది రమాదేవి, శ్రీను, నరసింహారావు, కృష్ణ తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొహరం సంబరాలు



**బూర్గంపహాడ్ జూలై 29 (మనం న్యూస్)** మహోన్నత త్యాగానికి మత సామరస్యానికి ప్రతీక మొహర్రం ఇస్లాం ధర్మ సంస్థాపన కోసం ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నాటి ప్రవక్తల వారసులలో ఒకరైన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ మరియు ఆయన అనుచరులు చేసిన మహోన్నతమైన త్యాగానికి మంచితనానికి ప్రతీకే మొహర్రం. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పీరీల ఉత్సవాలు జరుపుతున్న ముస్లిం సోదరులు పీరీలను అభిమానించే అభిమానులు.



# ఆశ్రమ పాఠశాలల్లో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు

**పినపాక,జూలై 29(మనం న్యూస్ ) :** విద్యార్థులకు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని నేత్ర వైద్యాధికారి సంజీవరావు అన్నారు. శనివారంఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రాజకుమార్ ఆదేశాల మేరకు గిరిజన ఆశ్రమ పాఠశాలతో పాటు మినీ గురుకులం పాఠశాలలలో వైద్య శిబిరం నిర్వహించారు .ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. వీరిలో కొంతమంది విద్యార్థినిలకు కండ్ల కలకలు వచ్చినట్లు నిర్ధారించడం జరిగినదని వైద్యులు సంజీవరావు తెలిపారు. వీరందరికీ ఐ డ్రాప్స్, అవసరమయ్యే మందులు అందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దుర్గ భవాని, నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు ,పి హెచ్ ఎన్ సుగుణ, హెచ్ఈఓ వీరస్వామి, పాఠశాలల సిబ్బంది ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పునరావస కేంద్ర ఏర్పాట్లు పరిశీలించిన తహశీల్దార్





**బూర్గంపహాడ్, జూలై 28 (మనం న్యూస్):** గోదావరి వరద బాధితులకు ఐటిసి భద్రాచలం పబ్లిక్ స్కూల్లో ఐటిసి పిఎస్పీడీ యాజ మాన్యం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తహశీల్దార్ పరిశీలించారు. ముంపు బాధితులకు ఐటీసీ యాజమాన్యం వారు పునరావాసం తో పాటు చక్కని రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. వరద బాధితులతో కలిసి తహశీల్దార్ భగవాన్ రెడ్డి భోజనం చేశారు. పజల తరపున ఐటీసీ యాజమాన్యం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు భరోసాగా నిలుస్తున్న విజయ్ గాంధీ సారపాక యువసైన్యం



**బూర్గంపహాడ్ జూలై 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఓవైపు వర్షాలు మరోవైపు వరదలు క్రమక్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో బట్టా విజయ్ గాంధీ అన్న యువసేన సభ్యుల నేతృత్వంలో అక్కడి బాధితులకు అండగా ఆసరాగా నిలిచారు. ఇళ్లసామగ్రి తదితర సేవల్లో పాల్గొంటూ సహాయకచర్యల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ జడ్పీటీసీ యువసైన్యం, కుమార్ మణికంఠ కళ్యాణ్ నాగేంద్రబాబు శ్రీకాంత్ సుజిత్ గౌతమ్ వారి మిత్రబృందం, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్




**తిరుమలాయపాలెం, జూలై 29 (మనం న్యూస్) :** సమస్యల పరిష్కారం కోసం గత 24 రోజులుగా పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల తెలంగాణ ప్రభుత్వం స్పందించకుండా మొండి వైఖరిని అవలంభించడం సరైంది కాదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మెలో శనివారం ఆయన పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి కూయక ముందే నిద్ర లేచి పార,చీపురు చేతబట్టి గ్రామంలోని వీధులన్నీ శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ గ్రామాలను స్వచ్ఛత వైపు నడిపిస్తున్న కార్మికుల పై సిఎం కేసీఆర్ చిన్న చూపు చూడటం హేయమైన చర్యగా అభివర్ణించారు.సమస్యల పరిష్కారం కోసం ఆరు నెలల పాటు అధికారులు,ప్రజాప్రతినిధులు చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా స్పందించకపోవడంతోనే కార్మికులు సమ్మెకు దిగారని తెలిపారు.సమ్మె ఉధృతం కాకముందే సిఎం కేసీఆర్ స్పందించి జెఎసి నాయకులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 16,500 నుండి 21,000 వరకు చెల్లించి వారికి పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని దండి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ,చీమ నాగేశ్వరావు,కొమ్ము రవి,భూక్యా శ్రీను, నేలమర్రి ముత్తయ్య,కార్మికులు బషీర్,రాజ్ కుమార్,వెంకన్న,గురవయ్య,పాషా పాల్గొన్నారు.

## మణిపూర్ లో అల్లర్లకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### మారిశెట్టి డిమాండ్



**నేలకొండపల్లి, జూలై 29 (మనం న్యూస్) :** మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లను అరికట్టడం లో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ నేలకొండపల్లి మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రధాన మంత్రి మోడీ కలుగ జేసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతోందని మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు.దేశంలో నిరుద్యోగం, దరలు విపరీతంగా పెరిగిపోయాయి అని, మతం మత్తులో దేశం ఊగి పోయేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మారిశెట్టి వెంకటేశ్వరరావు విమర్శించారు. భారత దేశంలో మహిళలకు కనీస రక్షణ కరువైందని అన్నారు. బిజేపి పరిపాలిత రాష్ట్రలలో మహిళలపై అత్యాచారాల, అఘాయిత్యాలు, హత్యలు రోజు రోజుకు పెరిగి పోతుంన్నాయని మారిశెట్టి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై అల్లర్లను అరికట్టలేని అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దింపేయేటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు.

## భూ తగాదాల్లో వ్యక్తి దారుణ హత్య



**తిరుమలాయపాలెం, జూలై 29 (మనం న్యూస్) :** భూతగాదాల్లో జరిగిన గొడవలో ఇస్లావత్ బద్రు(55) తండ్రి లచ్చిరాం శనివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మేకల తండా గ్రామపంచాయతీ కుక్కల తండాకు చెందిన ఇస్లావత్ కేశ్య కు నలుగురు కుమారులు రామోజీ, రత్య, లచ్చిరాం, మంగత్య ఉన్నారు. 19-05ఎకరాల భూమి కేశ్య పేరుపై ఉంది. వారసత్వ భూమిని రెండు ఎకరాల పొలం మాత్రమే పంపకాలు జరిపి మిగిలిన 17ఎకరాల భూమిని కేశ్య పెద్ద కుమారుడు రామోజీ, చిన్న కుమారుడు మంగత్య వారి కుటుంబ సభ్యుల పేరుపై ఎక్కించుకున్నారని దీనిపై పలుమార్లు పెద్దమనుషులలో వాదనలు జరిగాయన్నారు. ఈ నేపథ్యంలోనే 23 జూలై ఆదివారం భూమి దగ్గర జరిగిన గొడవలో లచ్చిరాం కుమారుడు ఇస్లావత్ భద్రు, కవిత, బాలు, బుజ్జి, విజయ, సుమన్, నరేష్ లపై..., రామోజీ కుటుంబానికి చెందిన ఇస్లావత్ సేవా, బోడ రవి, బోడ ప్రసాద్, ఇస్లావత్ పవన్, బోడ జైత్ రాం, కిషన్, ఇస్లావత్ దేవి, బోడ దుబ్లీ, బోడ పార్వతి, ఇస్లావత్ కమ్లి, విచక్షణ రహితంగా రాడ్డు కట్టెలతో దాడి చేశారని లచ్చిరాం కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ దాడిలో ఇస్లావత్ భద్రు, కవిత, బాలు, బుజ్జి, విజయ, సుమన్, నరేష్ లు గాయపడ్డారు. ఇస్లావత్ బద్రు ని తలపై రాయితో మోదడంతో తీవ్ర గాయాలతో హైదరాబాద్ ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని లచ్చిరాం కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



## క్షుద్రపూజల కలకలం!

### పోలేపల్లి చాకరాయి గుట్ట పై క్షుద్ర సామాగ్రి ప్రత్యక్షం

**ఖమ్మం రూరల్, జూలై 29 (మనం న్యూస్) :** మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అంటే రాలుతాయనే అంటున్నారు ఈ అమాయక పల్లెజనం. సాంకేతికంగా ఎంతో ముందుకు దూసుకుపోతున్న ఈ రోజుల్లో ఇంకా గ్రామాల్లో బాణామతి, చేతబడులను నమ్ముతున్నారు. ఇలాంటి కోవలోకి వచ్చే ఘటనలు కలకలం రేపుతున్నాయి. తాజాగా ఖమ్మం జిల్లా రూరల్ మండలం పోల్లెపల్లి గ్రామ శివారులో చాకరాయి గుట్టపై క్షుద్ర పూజలు చేయడం జనాలను ఆందోళనకు గురి చేశాయి. గుట్టపై శివారులోని ఓ ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేశారు. ఆ ప్రదేశంలో వారు కొబ్బరికాయలు నిమ్మకాయలు, గుమ్మడి కాయలు, పసుపు, కుంకుమ వేశారు. మరోపక్క చనిపోయిన పుర్రె అస్తికలు చుట్టూరా పెట్టారు. కాగా, అక్కడ ఎర్రని రంగుతో కూడిన దుస్తులు మద్యం కూడిన సీసాలు అక్కడ ప్రత్యక్షమయ్యాయి కాగా, వీటన్నింటిని ఉపయోగించి క్షుద్ర పూజలు చేసేందుకు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ ప్రదేశాన్ని పోల్లెపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు గురువారం ఉదయం గమనించి ఫోటోలతో వాట్సప్ లో చక్కర్లు కొడుతూ పోలీసులకు అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఎస్సై నాగులు మీరా క్షుద్ర పూజ సామాగ్రిని పరిశీలించి వాటిని తొలగించారు. ఈ క్షుద్ర పూజలు చేతబడి, బాణామతి కోసమా? లేదా గుప్త నిధుల కోసమా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, కొందరు గ్రామస్తులు కలిసి ఈ క్షుద్రపూజలు చేశారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రాంతీయ స్థానిక నాయకులు హస్తం ఉందన్న ప్రశ్నాశాలు వినిపిస్తున్నాయి గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మాధవి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి, జూలై 29(మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ రెండో తారీఖున ప్రజా జన గర్జన సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మొట్టమొదటిగా పాలేరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డిని పాలేరు గ్రామంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాధవిరెడ్డి సాదరంగా స్వాగతం పలికి శాలువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె బాగోగులను అడిగి తెలుసుకున్నారు. హాజరైన కార్యకర్తల ను ప్రేమతో పలకరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధవిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినందున పాలేరు వివిధ రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చగా మారింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



జిల్లా నాయకులు కొరివి వెంకటరత్నం మువ్వ విజయబాబు మద్దినేని స్వర్ణ కుమారి చావా శివరామకృష్ణ రామ్ రెడ్డి చరణ్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ మండల నాయకులు వల్లోజ్ తిరుమలేష్ ఆలేటి రాంబాబు బండారుపల్లి శ్రీను ఎల్లవుల రవి గుగులోతు వీరన్న తాళ్లపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా మారిన రహదారులు

**తిరుమలాయపాలెం, జూలై 29 (మనం న్యూస్) :** మండలంలో వర్షాల కారణంగా చెరువులు మత్తడి దూకటం మూలాన పలు గ్రామాల ప్రజలు భయంతో బతకాల్సిన పరిస్థితి ఉందని ప్రయాణానికి రాకపోకలు లేక అంతరాయం కలుగుతుందని, మరీ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మరియు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బచ్చోడు, బంధంపల్లి, రాకాసి తండా, కేశవాపురం నుండి తిప్పారెడ్డిగూడెం పోయే రోడ్డు, జూపెడ,గైగల్లపల్లి తదితర గ్రామాలలో వర్షం వస్తే చెరువులు ముత్తటి దూకి ప్రయాణికులు రోడ్డు దాటడానికి అనేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని




విమర్శించారు. వేలాది ఎకరాలలో పత్తి వరి నార్లు మిర్చి తదితర రకరకాల పంటలు వేసి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయారని తెలిపారు. అలాగే రోడ్లు కల్వర్టులు బ్రిడ్జిలు చెరువులు ఏర్లు కుంటలు వాగులు పొంగిపొర్లి తెగిపోయి రహదారులు పూర్తిగా దెబ్బతిని జనజీవనం స్తంభించి అతలాకుతలం అయిపోయిందన్నారు. గ్రామాలలో మండల కేంద్రాలలో ఎక్కడి చెత్త చెదారం నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుందన్నారు.అధికారులు తక్షణమే స్పందించి మండలంలో ఉన్న అన్ని చెరువుల దగ్గర అలుగుల పైన బిర్జీల నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని, రైతాంగానికి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు



## 34వ రోజుకు స్వీపర్ల రిలే నిరాహార దీక్ష

**నేలకొండపల్లి, జూలై 29 (మనం న్యూస్) :** నేలకొండపల్లి స్కూలు స్లీపర్ల రిలే నిరాహార దీక్షలు 34 రోజుకు చేరుకున్నాయి. స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్కే ఖాదర్ మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలని అన్నారు .కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలి. 15 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలి. స్కూల్ స్వీపర్లు చనిపోయిన కుటుంబానికి వారసులకు ఉద్యోగం చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బి రాములు సుక్కియ .పుల్లయ్య బాబు. వెంకటేశ్వర్లు. సత్యం తదితరులు పాల్గొన్నారు.



## మొహరం వేడుకల్లో జెడ్పీ ఛైర్మన్

**బోనకల్, జూలై 29 (మనం న్యూస్) :** మండలంలోని ముష్టికుంట్ల గ్రామం లో మొహరం పండుగ సందర్భంగా జరుగుతున్న పీర్ల ఊరేగింపు కార్యక్రమానికి జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పునరావాస కేద్రాలను పరిశీలించిన జడ్పిటిసి



**బూర్గంపహాడ్, జూలై 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ కస్తూరిభ పాఠశాల, మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జెడ్పీటిసి శ్రీలత పరిశీలించి, ప్రజలకు కావలిసిన సదుపాయాల గురించి అధికారులతో చర్చించారు. గోదావరిలో నీటిమట్టం పెరుగుతూ ఉండటం తో ప్రజలను అధైర్య పడకుండా ధైర్యం ఉండాలని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను వైద్య సిబ్బంది ని సూచించారు, నీటి మట్టం తగ్గేవరకు ప్రజలు అధికారులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఒ, ఎమ్డిఒ సెక్రటరీలు మండల మైనారిటీ అధ్యక్షులు సాధిక్ పాషా, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్, రామేష్ తోకల నాగరాజు, పోలీస్ శాఖ అధికారులు, మండల నాయకులు,మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ముఖ్య నేతల పర్యటన



**బూర్గంపాడు, జూలై 29(మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల కస్తూరిభ పాఠశాల, మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలన్ని పలువురు ముఖ్య నేతలు పరిశీలించి, ప్రజలకు కావలిసిన సదుపాయాల గురించి అధికారులతో మాట్లాడారు. గోదావరిలో నీటిమట్టం పెరిగుతూ ఉండటం తో ప్రజలను అధైర్య పడకుండా భరోసా ఇచ్చారు. నీటి మట్టం తగ్గేవరకు ప్రజలు అధికారులు అప్రమత్తం వుండాలని సూచించారు మండల కేంద్రలో ,లోతట్టు ప్రాంతాల వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ కవిత,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు,ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీ నామా నాగేశ్వరరావు పలువురు ప్రజా ప్రతినిధులు,నాయకులు పర్యటించారు.

## ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం : సిపిఎం



**భద్రాచలం, జూలై 29 (మనం న్యూస్) :** ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ముదిగొండ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా ముదిగొండ అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, జానెడు స్థలం కోసం పోరాటం చేసిన ప్రజల పైన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కాల్పులు జరిపి ఏడుగురు నీ పొట్టన పెట్టుకున్నదని అన్నారు. పోరాటాలు ఉద్యమాల పైన నిర్బంధాలు ప్రయోగించినంతమాత్రాన సమస్యలు పరిష్కారం కావని అన్నారు. పాలకులకు ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రానున్న కాలంలో ముదిగొండ అమరవీరుల పోరాట స్ఫూర్తితో విస్తృతంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, యం.రేణుక, యస్.గంగ,బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి సంతోష్ కుమార్, ఎన్ లీలావతి సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన తహశీల్దార్



**కరకగూడెం జులై 29(మనం న్యూస్):** మండలంలో గత నాలుగు రోజులుగా కురిసిన ారీ వర్షాలకు మూడు పంచాయతీల లో గ్రామాలు నీటము ఉండడంతో శనివారం తాసిల్దార్ ఉషా శారద దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని వారు బాధలు వర్ణనాతితమని ఆమె అన్నారు. దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆమె తెలిపారు. ఎవరు ఐధైర్య పడద్దని ఆమె ప్రజలకు భరోసా ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ



**పినపాక, జులై 29(మనం న్యూస్) :** గోదావరి వరదలు వల్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ శిరీష స్థానిక వైద్యాధికారులను ఆదేశించారు. శనివారంపినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలైన జివిఆర్ ఫంక్షన్ హాల్, పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల, చెగర్శల పాఠశాల, జానంపేటలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ సేవలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో ఉంటున్న ప్రజలను అడిగి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. స్థానిక మెడికల్ సిబ్బంది పనితీరును ప్రశంసించారు. అనంతరం డిఎంహెచ్వో శిరీష మాట్లాడుతూ పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచామని, తేలుకాటు పాముకాటు మందులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. 24 గంటల పాటు వైద్య బృందం అందుబాటులో ఉంటారని తెలిపారు. అలాగే సీజన్ వ్యాధుల పట్ల గ్రామాలలో హెల్త్ క్యాంపులు సైతం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు లభిస్తున్నాయని పేద ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వైద్యులు డాక్టర్ శివకుమార్, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గ భవాని, శృతి, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

## అష్ట దిగ్బంధం లో బూర్గంపహాడ్





**బూర్గంపహాడ్, జూలై 29 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నలు వైపులా దారులు మునుకు పోయాయి. బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి రామచంద్రపురం మధ్య లో కడియాలబుడ్డి వాగు వద్ద రోడ్డెక్కిన గోదావరి వరద నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. సారపాక-రెడ్డిపాలెం మధ్య గోదావరి వరద నీరు ప్రధాన రహదారి పైకి చేరి రాకపోకలు స్తంభించాయి. బూర్గంపహాడ్ గోమ్మూరు మధ్య పులితేరు వాగు పొంగి రహదారి దిగ్బంధం అయ్యింది. రాకపోకలు స్తంభించాయి. బూర్గంపహాడ్ సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ ఏలేరుకు మధ్య కొల్లుచెరువు పొంగి ప్రధాన రహదారి పై ప్రవహిస్తూ రాకపోకలు నిలిచిపోయాయి. బూర్గంపహాడ్ - సోంపల్లి మధ్య కిన్నెరసాని వాగు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండల పరిధిలోని పలు ప్రాంతాలలో వరి, ప్రత్తి, మొక్కజొన్న, కూరగాయల పంట పొలాలు నీటి మునిగాయి. లోతట్టు ప్రదేశాలైన బూర్గంపహాడ్ ఎస్.సి కాలనీ,రామాలయం వీధి , సారపాక బసప్ప క్యాంపు, భాస్కర్ నగర్ ,సుందరయ్య నగర్ తదితర గ్రామాలు మయమయ్యాయి .బాధితులను బూర్గంపహాడ్ లో 200 కుంటుంబాలు, సారపాక లో 400 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

## వరద బాధిత కుటుంబానికి నేతకాని సంఘం నిత్యవసర సరుకుల పంపిణీ

**పినపాక, జులై 19(మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం జగ్గారం గ్రామానికి చెందిన కొండ గొర్ల కోటేశ్వరరావు రమాదేవిల ఇంటిలోకి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు చేరి వారి గృహములోని వస్తువులన్నీ నీటిలో మునిగి పాడైపోయినాయి వారిది పేద కుటుంబం. విషయం తెలుసుకున్న పినపాక నేతకాని సంఘం నాయకులు, మండల అధ్యక్షుడు గుమాస్ గోవర్ధన్ ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ఆపదలో ఆదుకున్న నేతకాని సంఘం నాయకులకు వరద బాధిత కుటుంబ సభ్యులు కొండ గొర్ల కోటేశ్వరరావు రమాదేవిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు జాడి లక్ష్మయ్య, టీఎన్ఎంఈఓ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జిమ్మిడి శివశంకర్, పినపాక మండల నేతకాని సంఘం సహాయ కార్యదర్శి జాడి కిరణ్, మల్లారం గ్రామ శాఖ అధ్యక్షుడు జిమ్మిడి సుమన్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముప్పు ప్రాంతాన్ని పరిశీలించిన మండలాధికారులు

### రాయిగూడెం గ్రామంలో మెడికల్ క్యాంప్



**ఆళ్లపల్లి జూలై 29 (మనం న్యూస్):** ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు జల్లేరు, కోడేలు, కిన్నెరసానీ వాగులు పొంగి గత కొద్ది రోజులుగ జలదిగ్బంధంలో చిక్కుకొని ఇళ్లలోకి నీరు చేరి నీత్యావసర సరుకులు ఇంటి సామాగ్రి తడిచిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున రాయిగూడెం గ్రామంలో శనివారం మండల అధికారులు బృందం సందర్శించారు. ఈ సందర్భంగా భారీ వరదల వల్ల తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు ట్రాక్టర్ల సహాయంతో మంచినీటిని సరఫరా చేసి వారికి అందించారు, వరదలకు మృత్యువాత పడ్డ గోవులను పంచనామ చేసిన అనంతరం పంచాయతీ సిబ్బంది సమ్మెను కొనసాగిస్తూనే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితుల రిత్యా జెసిబి సహాయంతో గొయ్యి తవ్వించి వాటిని ఖననం చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యులు రేవంత్ ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులను పరీక్షించి మందులు పంపిణీ చేసి తగు జాగ్రత్తలు చెప్పడం జరిగింది. అనంతరం గ్రామంలో బ్లీచింగ్ చల్లించి శానిటైజేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాదియా సుల్తాన్, ఎంపీడీవో రామారావు, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, బుల్లిబాబు, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రెవిన్యూస్ సిబ్బంది లక్ష్మణ్, స్వామి దాస్, ప్రవీణ్, పంచాయతీ సిబ్బంది ప్రభుదాస్, శేఖర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు పోడు పట్టాలివ్వాలి

### – జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్
### – దళితబంధులో సమానవాటా ఇవ్వాలి
### – కొత్తగూడెం ఇల్లందు నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 (మనంప్రతినిధి) :** దళితులకు పోడు పట్టాలివ్వాలని, దళిత బందులో మాలలకు సమాన వాటా ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి.ఎస్. యు.టి.ఎఫ్ .ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ మాల మహానాడు అద్దంకి. దయాకర్ ,పిల్లి. సుధాకర్ నాయకత్వం లో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ. రాము ఆధ్వర్యంలో కొత్తగూడెం మరియు ఇల్లందు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా మణిపూర్ రాష్ట్రంలో అత్యాచారానికి హత్యకు గురైనటువంటి మహిళలకు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ, దళితులకు కూడా పోడు భూమి పట్టాలు ఇవ్వాలని, దళిత బందులో సమాన వాటా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మాలలకు సమన్యాయం అందించే రాజకీయ పార్టీలకు భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని, విస్మరించే రాజకీయ పార్టీలను బొంద పెడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లాలో నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్నటువంటి కమిటీలను భర్తీ చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యోగస్తుల సంఘం జనరల్ సెక్రటరీగా జి. ఉదయ భాస్కర్, జిల్లా యూత్ అధ్యక్షులుగా నాగేల్లి. మధుబాబు ,ఉపాధ్యక్షులుగా సంతోష్, జిల్లా వికలాంగుల అధ్యక్షులుగా చెవుల బాలకృష్ణ, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుగా ఎల్.ఐ.సి. ఈశ్వరయ్య , ఉపాధ్యక్షులుగా పండగ రాజేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా పి.ఎన్. మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, బడుగు భాస్కర్, కొత్తగూడెం నియోజకవర్గం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కె .రాము, కే. విజయ్, కొత్తగూడెం నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా చింతల రాజేష్, కొత్తగూడెం టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే .శ్రావణ్, రామవరం గౌరవ అధ్యక్షులుగా గునిగంటి .కనకయ్య, మణుగూరు టౌన్ అధ్యక్షులుగా పట్టా బిక్షపతి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులుగా జి లక్ష్మయ్య ,చుంచుపల్లి మండల జనరల్ సెక్రటరీగా అంగులూరి మోహన్, గౌతమ్ పూర్ జనరల్ సెక్రెటరీగా భోగా సంపత్ ను నియమిస్తూ వారందరికీ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గ టేకులపల్లి మండలం అడ్హాక్ కమిటీ వేయడం జరిగింది .టేకులపల్లి మండల గౌరవ సలహాదారుగా ప్రసాద్ , గౌరవ అధ్యక్షులుగా వి. బసవయ్య ,మండల అధ్యక్షులుగా కే .సుందర్ పాల్, ఉపాధ్యక్షులుగా కాలే. సుందరయ్య ,జనరల్ సెక్రెటరీగా మీసాల. ఆగయ్య ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి. శేఖర్ ,ట్రెజరర్ గా బొల్లం .సుధాకర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా జి .నాగరాజు ,పనితి. నరేందర్ లను నియమించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాల మహానాడు సోషల్ మీడియా అధ్యక్షుడు కార్తీక్, మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల. పుష్పలత, ఉపాధ్యక్షురాలు గంధం. కల్పన ,జనరల్ సెక్రెటరీ కుంచె. లావణ్య, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షురాలు స్వర్ణలత, ఉపాధ్యక్షురాలు జే. విజయలక్ష్మి, కొత్తగూడెం నియోజకవర్గం సలహాదారు సల్లం. శంకర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పగిడిపల్లి. శ్రీకాంత్, నాగేల్లి. కిరణ్ కుమార్, రామవరం మాల మహానాడు అధ్యక్షులు దాసరి. అశోక్, రామవరం ట్రెజరర్ వాకపల్లి. హరినాథ్ తదితర మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో దాతృత్వాన్ని చాటుతున్న వడ్డెర సంఘ నేతపల్లపు వెంకటేశ్వర్లు

### – రెక్కాడితే గాని డొక్కాడని జిల్లా వడ్డెరలకు 'పల్లపు' సాయం
### – వరద కాలంలో వందల మంది కష్టజీవులు బియ్యం నిత్యావసరాల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 (మనంప్రతినిధి):** రెక్కలు కష్టంతో ఏరోజుకారోజు కూలీపనులకు వెళితే కానీ కడుపు నిండని కష్టజీవులు వడ్డెరలు. గత కొద్దిరోజులుగా భద్రాద్రి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కూలీపనులు లేక, దీనస్థితిలో ఉన్న తోటి వారిని చూసి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు చలించిపోయారు. శనివారం జిల్లాలోని అశ్వరావుపేట నియోజకవర్గంలలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సుమారు వందమందికి వడ్డెరలకు బియ్యం నిత్యావసరాల వస్తువులు పంపిణీ చేసి, మరోసారి తన ఔతన్యాన్ని చాటుకున్నారు. రెండు రోజుల క్రితం కొత్తగూడెం నియోజకవర్గంలోని వడ్డెర కుటుంబాలకు, జోరువానలోనే పలు గ్రామాల్లో 3 క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పల్లపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కష్టపడే తత్వం ఉన్న వడ్డెరలు, ఏ రోజు పనికి వెళితే ఆ రోజే పూట గడుపుతుంటారని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు పనికి వెళ్ళే పేద వడ్డెర కుటుంబాలు దిక్కు తోచని పరిస్థితి లో నిస్సహాయ స్థితిలో ఉన్న విషయం తెలిసిన వెంటనే సంఘం అధ్వర్యంలో అక్కడికి చేరుకొని, వారికి సరిపడా బియ్యం నిత్యావసర వస్తువులను అందజేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తోటివారికి సహాయం చేయాలనే గుణం కలిగి ఉండాలని, తోటి మనిషికి సహాయం చేస్తే కలిగే తృప్తి మరెందులోనూ కలగదని



ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పేద వడ్డెర కుటుంబాలు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు రాయల చెందర్ రావు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు తేపర్ల దుర్గ రావు, బోదస్ కనక రాజు, కుంచం వెంకటేష్, గోగుల ప్రేమ్, కుంచం కుమార స్వామి, ఇడగోటి వెంకట రాములు,చెట్టి రాజు, కుంచం కసి రాములు,సత్యం, దండుగుల పుల్లారావు,మరియు వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు

# పులుల పునరాగమనం కోసం అందరూ పరితపించాలి

### – కొత్తగూడెం డిఎఫ్ఓ జి కృష్ణగౌడ్



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 (మనంప్రతినిధి) :** భద్రాద్రి అడుగుల్లో పులుల పునరాగమనం కోసం అందరూ పరితపించాలని డిఎఫ్ఓ జి కృష్ణ గౌడ్ అటవీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం అటవీ డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న నాలుగైదు సంవత్సరాల లో ఈ ప్రాంతం అడవులు పులులతో కళకళలాడతాయని, అందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అడవుల ఆక్రమణలు అడ్డుకోవాలని, వన్యప్రాణుల వేటను సమర్ధవంతంగా అరికట్టాలని, దట్టమైన అటవీ ప్రాంతంలో గడ్డి మైదానాలు నీటి కుంటలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. వన్యప్రాణుల వేటగాళ్ల వివరాలను వేటాడే ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. వేటగాళ్ల కంటే అడవి జంతువుల మాంసాన్ని తినేవారే అత్యంత ప్రమాదకరమని అలాంటి వారిపై కూడా మెగా పెంచాలని చెప్పారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, చత్తీస్గఢ్ల నుండి ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి పులుల రాక ప్రారంభమైందని, వాటిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన సూచించారు. కనుమలలో పెరిగే అత్యంత అరుదైన వృక్షజాతులను కొత్తగూడెంలోని సి ఎస్ ఆర్ సెంట్రల్ పార్క్ లో నాటినట్లు కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ మరియు వృక్షశాస్త్ర పరిశోధకుడు ఏ అప్పయ్య తెలిపారు. దాదాపు 50 అరుదైన వృక్షజాతులను దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించి పార్కులో నాటినట్లు అప్పయ్య తెలిపారు. కళింగ, ఓరుగైలం, కొండగోగు, కలగోరు, సాల్, దుండలం, రుద్రాక్ష మొదలైన వృక్షజాతులను ప్రత్యేకంగా నాటినట్లు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా కొత్తగూడెం అటవీ డివిజన్ సిబ్బంది శ్రమదానం చేసి సి.ఎస్.ఆర్ సెంట్రల్ పార్క్ లోని కలుపు మొక్కలను తొలగించారు. పులుల సంరక్షణ కోసం అవలంబించాల్సిన విధానాలపై జరిగిన వర్క్ షాప్ లో అటవీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎఫ్ఆర్ఓ సురేష్, రామవరం ఎఫ్ఆర్ఓ ఉమ, టేకులపల్లి ఎఫ్ఆర్ఓ ముక్తార్ అహ్మద్, జూలూరుపాడు ఎఫ్ఆర్ఓ ప్రసాద్ రావులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 29 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భద్రాద్రి కొత్తగూడెం వారి ఆదేశాల మేరకు, గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపుకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలను ప్రభుత్వం నుండి వారికి అందుతున్న కనీస సౌకర్యాల సందర్శన కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెంలో ఉన్న పునరావాస కేంద్రం మరియు కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం బూర్గంపాడు లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలను సందర్శించారు. అకాల వర్షాలు, గోదావరి వరదల కారణంగ బాధితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతి మరియు భోజన సదుపాయాల గురించి రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ఉంటున్న ప్రజలు ధైర్యంగ ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం అన్ని వేళలలో సహాయ సహకారాలు అందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి బాధితులకు పులిహోర, బ్రెడ్, అరటిపండ్లు, దుస్తులను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రటరీ, రావిలాల రామారావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, రెవిన్యూ అధికారులు,అసిస్టెంట్ కౌన్సిల్స్ జి. నాగ స్రవంతి,జ్యోతి విశ్వకర్మ, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, పార లీగల్ వాలంటీర్స్ బి.అనురాధ బి.రాజమణి, ఇమామ్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

